Vol. XVI
No 6

8th July, 1958
( Tuesday )

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

## Part II—Proceedings other than Questions and Answers

★

CONTENTS


| | PAGES |
|---|---|
| Business of the House ... ... | 351—353 |
| Non-availability of Text Books in Andhra and Telangana | 353—355 |
| Statement re : Fire Accident in Chinnamakulapalli | 355—356 |
| Amendment to Rules framed under Sub-Section (1) of Section 40 of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948 —Approved | 356—358 |
| Consideration of the Report of the Public Service Committee —Adjourned | [illegible] |
| Ruling of the Chair re: Amendments to Sections of the Original Act not touched by Government | [illegible] |
| The Land Acquisition (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 —withdrawn | [illegible] |
| The Andhra Pradesh Extension of Laws Bill, 1958 —Passed | [illegible] |
| The Andhra Court Fees and Suits Valuation (Andhra Pradesh Amendment) Bill, 1958 —[illegible] | [illegible] |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II—Proceedings other than Questions and Answers]

## OFFICIAL REPORT

Sixty seventh Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 8th July 1958.*

The House met at Half Past Eight of the Clock.

[*MR. SPEAKER IN THE CHAIR*]

## QUESTIONS AND ANSWERS

(See Part I)

### Business of the House

శ్రీ కె. వెంకటరెడ్డి (నందిపాడు) : Point of Information. తమ వెనుక పోలీసు సబ్ ఇనస్పెక్టరుండెను, దానికి కారణం ఏమిటి ?

మిష్టర్ స్పీకర్ : అతడు Police Sub-Inspecter కాదు, దుభాష్. ఎవరినైనా వెళ్లగొట్టాలంటే లాక్కుపోతాడు. క్రొత్తగా నియమించారు. అది అవసరం.

శ్రీ ఇ చిన్నప్ప (మహబూబ్‌నగర్) : Point of Information. వారి నడుముదగ్గరున్న పటకాలో పిస్తోలున్నదా ?

మిష్టర్ స్పీకరు : పిస్తోలు లేదు. We believe in non-violence. పిస్తోలు అవసరం లేదు.

రెవిన్యూ మంత్రి (శ్రీ కె. వెంకటరావు): దుబాషీ అంటే translator అని అర్థము. ఈపేరు పెట్టారేమిటి? దానిని మార్చాలి. ఆయన మనకు translation చేయలేదు.

శ్రీ ఇ. నాగయ్య (వరవర) : Point of Order, Sir. విశాఖపట్టణం Ship Building Yard లో Welding Section లో ముగ్గురు labourers fast చేస్తున్నారు. వారికి కంపెనీకి గల తేడాలవలన చాలా యిబ్బందులు పడుతున్నారు.

మిష్టరు స్పీకరు : అది point of order కాదు. కూర్చోండి.

శ్రీ ఇ. నాగయ్య : లేకపోతే point of information, Sir.

*Mr. Speaker* : No. కూర్చోండి

*Sri S. Ranganatha Mudaliar* (Ramakrishnarajupet) : Now that a decorative peon has been appointed, will the Hon. Speaker consider the question of restoration of the mace.

*Mr. Speaker* : It is undemocratic to restore it.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమలపేట): నేను రూలు 74 క్రింద యిచ్చినది యేమయిందండి ?

మిష్టరు స్పీకరు : శ్రీ యస్. జగన్నాధంగారు రూలు 74 క్రింద యిచ్చారు. వారులేరు. దానితో అది పోయింది.తరువాత గుంటూరులో స్కూళ్ళ విషయం ఏమయినా చెబుతారా ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు (విద్యాశాఖామంత్రి): దానికేమీ సంజాయిషీ రాలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): నాకు మూడు నిముషాలు అవకాశం యివ్వండి.

మిష్టరు స్పీకరు : వారు అసలు చెప్పగలరో లేదో తెలియనిదే మూడు నిముషా లివ్వడం ఎట్లా ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : నిన్నకూడా ప్రయత్నం చేశాము. రాలేదు.

## Non-availability of Text Books in Andhra and Telangana

మిష్టరు స్పీకరు : అందుకనే అడుగలేదు. తరువాత శ్రీ బి. శ్రీరామమూర్తిగారు యిచ్చినది. ఆంధ్ర జిల్లాలలో మూడవ ఫారమువరకు, తెలంగాణాలో 10 వ తరగతి వరకు పాఠ్యగ్రంథాలు లేనందువలన ఏర్పడిన పరిస్థితి విషయమై ఏమి చెబుతారు?

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : మాట్లాడడానికి యేమీలేదు. ఇది సామాన్యంగా జరుగుతున్న విషయం. ప్రతి సంవత్సరం పుస్తకాల ప్రచురణ ఆలస్యంగా జరుగుతున్నది. ఈ సంవత్సరంకూడా అదేరకంగా జరిగింది. నిరుటికన్న హెచ్చుగా జాప్యం జరుగుతుందని అనుమానం. కారణం ఒకటి కనిపిస్తున్నది. పుస్తకాల selection కి ఒక కమిటీ వుంది. అచ్చయిన పుస్తకాలు వారిదగ్గరకు తీసుకువెళ్ళినప్పుడు ఒకే కంపెనీ మూడు పేర్లతో పంపినట్లు తెలుస్తున్నది. ఇంకా అనేక యితర కారణాలవల్ల జాప్యం జరుగుతున్నది. ఈలోగా పిల్లలు ఖాళీగా కూర్చోవలసి వస్తుంది.

*Sri S. B. P. Pattabhi Rama Rao*: Having regard to the frequent complaints that have arisen in the matter of prescription of text-books by the local bodies in Andhra area and similar complaints received last year in Telangana for all types of schools and with a view to take steps to the fair implementation of nationalisation of text-books, the Government have constituted an Ad Hoc Committee for the selection of text-books for classes 6 to 8 and forms I to III in Andhra area and Classes V to VII in Telangana which have since been redesigned and designated as classes VI to VIII in both the areas of different types of schools such as those under local bodies and private managements and under the control of the Government. On the recommendation of the Ad Hoc Committee which selects the best text-books after a careful review and through scrutiny of each book, the Government prescribed the text-books for the current school year and 10th March 1958 was originally fixed as the last date for submission of books by the pblishers to the Ad Hoc Committee. The Publishers' Association and a few M. L. As. represented that the time

up to 10-3-1958 was not sufficient to enable them to prepare copies of books for submission to the Ad Hoc Committee according to rules, but Sir, they have pressed that time be extended and they said they would not mind even the delay. I have represented this fact to the M. L. As. who have agreed to the time being extended. Orders were therefore issued extending the time for submission of books to the Ad Hoc Committee up to 31-3-1958 both for Andhra and Telangana areas. The task selection of suitable books according to prescribed syllabus was specially arduous for the Ad Hoc Committee this year, as it received more than 750 books from over 100 publishers throughout the State and that too by the end of March. After final review, it selected 115 best books under the circumstances submitted by 52 publishers. Due to the delay in the receipt of books from the publishers, the receipt of the recommendations of the Ad Hoc Committee was also delayed as was originally expected. Orders prescribing the text-books were issued by the Government on 7-6-1958. According to the procedure laid down with regard to the prescription of text-books, the publishers whose books have been prescribed have to enter into an agreement with the D. P. I., to pay the Government a contribution of not less than 15 per cent of the market-price of the language book i. e., reader on the basis of 75 per cent of the roll strength on 31st August in the standards for which the book is prescribed and 60 per cent in the case of books to make the required number of copies availabe for sale and to abide by the general rules of the Andhra Pradesh Text-book Committee. The concerned publishers have executed the necessary agreement on 26-6-1958 and have agreed to make the text-books available by 15-7-1958.

మిస్టర్ స్పీకర్: శ్రీ రామకృష్ణరాజుగా రిచ్చిన Rule 75 క్రింద తీర్మానం ఏ డిపార్టుమెంటుది?

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు: ముఖ్యమంత్రి గారిది.

ముఖ్యమంత్రి (శ్రీ యన్. సంజీవరెడ్డి): మొన్న చెప్పాను కదా?

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : రూలు 74 క్రింద తమరు చెబితే పేపర్లలో పడుతుంది.

## Statement re : Fire Accident in Chinamakulapalli.

శ్రీ యన్. సంజీవరెడ్డి : వారి నియోజక వర్గంలో చిన్నమాకులపల్లిలో చాలా యిండ్లు కాలిపోయినవి. వాటికి additional relief కావాలన్నారు. ఎండా కాలంలో చాలా గ్రామాలలో ఇండ్లు కాలిపోయాయి. రోజుకు కనీసం పది రిపోర్టులైనా వస్తూండేవి. కాని అదృష్టవంతులైన పెద్దలు ఎక్కువ చూపు చూడాలని కోరుతారు. ప్రభుత్వంవారిచ్చే assistance కాకుండా యింకా ఎక్కువ కావాలని కోరుతూవుంటారు. శ్రీ రామకృష్ణరాజుగారు హెచ్చు assistance కావాలని Rule 74 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చి అదనంగా సొమ్ము సంపాదించాలని వారి అభిప్రాయము ఈ ఉద్దేశ్యంతోనే వారు లోక్ సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ గారికి వ్రాసినట్లు, వారు శ్రీ జవహర్ లాల్ నెహ్రూగారికి వ్రాసినట్లు తెలుస్తున్నది. అక్కడ నుంచి 5,000 రూపాయాలకు cheque వచ్చింది. ఆ cheque శ్రీరామకృష్ణరాజుగారు వూరికి పోయే లోపల కలెక్టరుకు అంద జేస్తాను. వారు చేసిన ప్రయత్న ఫలితంగా మిగిలిన గ్రామాలకు లభ్యంకాని అదనపు సహాయం వారి గ్రామానికి లభ్యమైనట్లు పత్రికలలో ప్రచురిస్తే వారు సంతోషపడతారు.

మిష్టరు స్పీకరు : Leader of the Opposition and Leader of the Socialist Party తెనాలి మ్యునిసిపాలిటీ గురించి అరగంట చర్చ అడుగుతున్నారు. తమరికి ఎప్పుడు చర్చ పెట్టడానికి వీలుంటుంది?

శ్రీ ఎన్ సంజీవరెడ్డి : దానిని గురించి అరగంట చర్చ అవసరమని అనుకోను. వారు కావాల కోరే ప్రత్యేకమైన పరిస్థితులు నాకు కనపడడము లేదు.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా ! Debate ఎందుకు కావాలో మేము దానిలో కారణాలు వ్రాశాము. మంత్రిగారు యిచ్చిన సమాధానం అసంతృప్తికరంగా ఉంటే Half - hour debate అడగవచ్చునని మన రూల్సులో ఉన్నది. హైఎలెక్షన్సు ఆర్డరు ఆపుచేసింది. Inspector General of Local Boards కు హైఎలెక్షన్సు జరుగుతున్నట్లు తెలియదు కాబట్టి సూపర్ సీడింగ్ నోటీసు ఇచ్చామని మంత్రిగారు అంటున్నారు. అది యిచ్చిన గవర్నమెంటు, ఇచ్చిన డిపార్టుమెంటు, ఇచ్చిన person ఒకరే అయితే 'మాకు తెలియదు' అనడం — it is a very sad state of affairs. అందుచేత దానిని చర్చించుటకు Half - hour debate యివ్వమని కోరుతున్నాము.

మిష్టరు స్పీకరు : ఇవాళ మనకు మిగిలిన business అంతా పూర్తి చేసుకొని వెళ్లిపోతున్నాము. ఇది ఎప్పుడు పెడదాము? అరగంట టైము యివ్వాలికదా!

శ్రీ కె వెంకటరావు: నిన్నటి Bill ఒకటి ఉన్నది. ఇవిగాక Public Service Commission Report ఒకటి ఉన్నది. ఇవన్నీ పూర్తి కావాలికదా?

మిష్టరు స్పీకరు : అవును, ఇప్పుడు టైము ఉండేట్లు కనపడుటలేదు. కాబట్టి developments ను బట్టి next time చూద్దాము.

శ్రీ పి. సుందరయ్య : ఈ రకంగా చేసిన గవర్నమెంటు యింకేమైనా చేస్తుందేమోనని, మా అభిప్రాయం. ముందుగా చెబితే ఏమైనా ఆలోచిస్తారేమో నని మా ఉద్దేశం. కాని 'మా దారిన మేము చేసుకుంటాము' అంటే మేము ఏమి చేస్తాము? వారికి మెజారిటీ ఉన్నది. మేము ఏమి చెప్పినా వినిపించుకోరు. పై ఎత్తున్న Call for చేసి మళ్లీ supersede చేస్తామంటే ఎట్లా?

*Mr. Speaker :* Shall we spend half an hour today from 1 to 1–30 p.m.? అసలు యిది ఈ రోజున తీసుకొందామా, వద్దా?

శ్రీ యన్. సంజీవరెడ్డి : మేము చెప్పవలసినది మేము చెప్పాము, వారు చెప్పారు. మీ ఇష్టము వచ్చినట్లు decide చేయండి.

మిష్టరు స్పీకరు : All right ఇప్పుడు అక్కర లేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి : Calling attention of the Minister — రూల్సుక్రింద రెండు మోషన్సు 10 రోజుల క్రిందట పంపాము.

మిష్టరు స్పీకరు : ఇంకా ప్రభుత్వం నుంచి రాలేదు.

## Amendment to Rules framed under Sub - Section (1) of Section 40 of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act 1948

*Sri K. Venkat Rao* : Mr. Speaker, Sir, I beg to move :

"That the following amendment to the Rules framed under sub-section (1) of Section 40 of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948

(Madras Act XXVI of 1948) be approved as required under sub-section (2) of Section 40 of the said Act.

Amendment.

To rule 3 of the Rules made under sub-section (1) of section 40 of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948, the following proviso shall be added, namely —

'Provided that in the case of estates now situated in the Tiruttani taluk of Chittoor District, which are likely to be transferred to the Madras State in pursuance of the award made by Sri Pataskar, the compensation payable shall be deferred until a Law made by Parliament providing for the transfer of border viliages takes effect.

The amendment hereby made shall be deemed to have come into force on the 30th June, 1958."

*Mr. Speaker* : Motion moved.

* శ్రీ కె. వెంకటరావు : దీని అవసరాన్ని గురించి short notice question answer చేస్తూ మనవి చేశాను. తిరుత్తని ఏరియాలో ఉన్న మొత్తము ఎస్టేట్సు 97. ఇవ్వవలసిన Compensation రు. 4,50,000లు ఉజ్జాయింపుగా 75 ఎస్టేట్సు మద్రాసు రాష్ట్రానికి వెళ్తాయి. 22 ఎస్టేట్సు మిగులుతాయని అంచనా. 19 ఎస్టేట్సుకు final compensation యివ్వాలి. మిగిలిన వాటికి యిదివరకు యిచ్చిన Compensation సరిపోతుందని ప్రభుత్వం అనుకుంటోంది. అందువల్ల తిరుత్తని తాలూకాలో final compensation యీ uncertainty వల్ల యివ్వడానికి వీలులేక ఈ రూలు చేయవలసిన అవసరం ఏర్పడింది. ఎప్పుడైతే Government of India మనకు వారికి ఉన్న ధన సంబంధమైన లావాదేవీలు నిర్ణయించడానికి ఒక శాసనం చేస్తారో, అప్పుడు ఈ విషయమై తుది నిర్ణయం చేయబడి వారి కివ్వవలసినది వారికి యిచ్చి, మనకు రావలసినది మనము పుచ్చుకొనడం జరుగుతుంది. కనుక ప్రస్తుత అవసరం ప్రకారం యీ రూలును ఆమోదించాలని కోరుతున్నాను. 14 రోజుల లోపు ఉండవలసిన అవసరం లేదు. [illegible] 42 క్రింద approve చేయవచ్చును.

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు: అధ్యక్షా! ఆక్షేపణ చేసినా నెగ్గేది లేదు. కాని కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ఇది చాలా అక్రమమైన చర్య. ఈ ఎస్టేట్సు తీసుకొని 8 సంవత్సరములయినది. Compensation ఎప్పుడో యివ్వవలసి యున్నది. 6 నెలలకు యివ్వవలసిన దానిని 12 మాసాలకు మార్చారు. దానికి కారణం, compensation ఏకీభంగా నిర్మాణం చేయాలనేది ఏదో ఉన్నదని పొడిగించారు. అది తీర్మానం, అయిపోయింది. ఇప్పుడు మళ్లీ ఏదో కారణం పెట్టి కొంతవరకు పొడిగించాలని ప్రయత్నం చేస్తున్నారు. మన గవర్నమెంటుకు, మద్రాసు గవర్నమెంటుకు రాష్ట్రాల విభజనలో కొంత భాగము అటూ, ఇటూ పోయేటప్పుడు వాటి సంబంధమైన ఆర్థిక వ్యవహారాలు అన్నీ నిర్మానం చేసుకొనుటకు ఈ గవర్నమెంటు, ఆ గవర్నమెంటు కూర్చొని గవర్నమెంటల్ లెవెల్‌లో ఆస్తి, ఋణము, పంపకం చేసుకోవలెను గాని ఎస్టేట్సును యివ్వవలసిన Compensation యివ్వకపోవడం చాలా అన్యాయము. ఎస్టేట్సును ఈ గవర్నమెంటే తీసుకొన్నది. 8 సంవత్సరములయినది. వరుమానం అనుభవిస్తున్నది. అటువంటి సందర్భములో వారి compensation యీ గవర్నమెంటు యివ్వకుండా ఎప్పుడో ఏదో గవర్నమెంట్ రాబోతోంది, వారు తీసుకపోతారు, అంతవరకు యివ్వబోవడం లేదు అనటం అన్యాయం. ఈ గవర్నమెంటు ఇచ్చుకొనవచ్చును. రు. 4 లక్షల రూపాయలు యివ్వడం బ్రహ్మాండం కాదు. ఈ పరియా కేంద్ర చట్టం వచ్చినప్పుడు ఆ గవర్నమెంటు, ఈ గవర్నమెంటు మాట్లాడుకోండి. మీకు రావలసిన డబ్బు తీసుకొనుటకు ప్రయత్నం చేయండి. ఒక వేళ ఆ గవర్నమెంటు ఇవ్వకపోతే ఆ విషయమై చర్చించడానికి జోనల్ కౌన్సిల్ ఉన్నది. సుప్రీం కోర్టులో Inter-States dispute చేయడానికి ఉన్నది. వాటి ద్వారా వ్యవహారం నడుపుకోవచ్చును. కాని ఎస్టేటు హోల్డర్సుకు రావలసిన Compensation యివ్వకపోవటం న్యాయంగా కనిపించడం లేదు. ఒక వేళ ఆ గవర్నమెంటు ఇవ్వరనుకోండి. ఇవ్వకపోతే వారి గతి అంతేనా? ఎవరితో పోయి చెప్పుకోవాలి? ఈ గవర్నమెంటు ఇవ్వరు, ఆగవర్నమెంటులో, ఆ అసెంబ్లీలో స్థానము లేదు— అటువంటప్పుడు ఎవరితో చెప్పాలి? అక్కడకు ప్రజలు పోతున్నారు. పరియా పోతోంది. ఇప్పుడు యివ్వవలసిన compensation ఆ ప్రజలకు కాదు. ఎస్టేటు హోల్డర్సుకు యిస్తారు. ఆ 19 ఎస్టేట్సు ఈ ప్రాంతంలోనే ఉంటాయి. వీరు అక్కడికి పోయి చెప్పుకోడానికి forum ఎక్కడ? ఎక్కడకు పోయి చెప్పుకోవాలి? ఈ ప్రకారం చేస్తే న్యాయం కాదు. వారికి యివ్వవలసిన డబ్బు యివ్వడం ఈ గవర్నమెంటు యొక్క ధర్మము. అది ఎట్లా రాబట్టుకోవాలో గవర్నమెంటే సంప్రదించి రాబట్టుకోవాలి గాని యీ ప్రకారం రూలు చేసి తప్పించుకొనుట మంచిదికాదని మనవిచేస్తున్నాను.

* శ్రీ యన్. వెంకయ్య (అద్దంకి): అధ్యక్షా! మన ఆర్థిక వ్యవహారాలు పరిష్కరించుకోడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ విషయములో యిప్పుడు నిలిపి ఉంచాలనే భావము పటాస్కర్ రిపోర్టును పరోక్షంగా ఆమోదించమని ప్రవేశపెట్టడం అవుతుందేమో ననుకొంటున్నాను. మన సరిహద్దు విషయాలలో జరిగిన తీర్పు చాలా అక్రమమైనది. ఆంధ్రులకు చాలా అన్యాయం జరిగినది. ఈ రోజున నాలుగు పైసల కోసం ఆలోచిస్తున్నామే గాని, ఆ భాగాన్ని ఇతరులకు అక్రమంగా కట్టబెట్టడాన్ని గురించి ఏమీ ఆలోచించుట లేదేమోనని నాకు సంశయం కలుగుతోంది.

మన ఆర్థిక వ్యవహారాలు పరిష్కరించుకోటానికి ఎన్నో అవకాశాలు లేక పోలేదు. అయితే ఇప్పుడు డబ్బు యివ్వడము నిలిపి ఉంచాలి అనే భావము పటాస్కర్ రిపోర్టును ఒక విధంగా పరోక్షముగ ఆమోదించమని యీ **amendment**ను ప్రవేశ పెట్టడము జరుగుతున్నదని నేను అనుకుంటున్నాను. కాని సరిహద్దుల విషయములో జరిగిన తీర్పు చాలా అక్రమమైనది. ఆంధ్రులకు చాలా అన్యాయము జరిగింది. ఈ రోజున ఏదోనాలుగు డబ్బులకోసం మనము ఆలోచిస్తున్నాము కాని ఆ భాగమును మాత్రము అక్రమముగ ఇతరులకు కట్టిపెట్టుతున్నామని ఆలోచించడము లేదేమోనని నాకు అనుమానము కలుగుతున్నది. దాదాపు ఒక లక్ష జనాభాగల ప్రాంతం, ఆ ప్రాంతములో ఉన్న గ్రామాలన్నీ ఆంధ్రలో లేకుండా పోవడము అన్యాయము. ఆ గ్రామాలలో తమిళులు, ఆంధ్రులు సరిసమానంగా ఉన్నారు. ఆంధ్ర భాగములో చేరిన ముక్కను కూడ కలిపినట్లైతే ఆంధ్ర జనాభాయే ఎక్కువ అవుతుంది. ఆ సరిహద్దులు వరుసగా చూచుకొన్నప్పుడు ఆగ్నేయ భాగములో ఒక మూల, దక్షిణ భాగములో ఒక మూల తమిళులు మెజారిటీలో ఉన్నారు, కాని మిగిలిన భాగములో మాత్రము అట్లాలేదు. మొత్తముమీద ఒక భాగమును అక్రమంగా మద్రాసుకు నెట్టివేయటానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విషయమును మన ప్రభుత్వమువారు ఎట్లా సహిస్తున్నారో, ఎట్లా కట్టిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారో నాకు అర్థము కావడములేదు.

*Sri K. Venkata Rao*: The Hon. Member is speaking about Pataskar Report, but not about the Estates.

*Mr. Speaker*: He says that when the Pataskar award is not yet accepted by the House, and until it is accepted and made into law the Government cannot move this amendment, and that it may come or may not come at all.

అందువల్ల ఆయన చెప్పేటటువంటి arguments విని, తరువాత మీరు చెప్పవలసిందేమో చెప్పండి. But I cannot take it as irrelevant, till it becomes law and comes into effect.

శ్రీ యన్. వెంకయ్య : పటాస్కర్ రిపోర్టును ఆధారముగ చేసుకునే యీ motion వచ్చినది కనుక దానిని గురించి మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : పటాస్కర్ రిపోర్టును accept చేసినదాకా ఇది పెట్ట కూడదని చెప్పండి. ఇంకా అది సెటిల్ కానట్లే అని అనండి. కనుక పటాస్కర్ రిపోర్టును గురించి అన్ని విషయాలు మాట్లాడితే ఎట్లా? అది మన వద్దకు ఇంకా రాలేదు అనేటంత వరకే relevant అని అంటున్నారు. అది వేరే విషయము. ఈ House యొక్క అభిప్రాయమే నేను చెబుతున్నాను. That is only relevent upto that extent.

శ్రీ యన్. వెంకయ్య : ఇందులో డబ్బు మిగిలించటానికి ప్రభుత్వం ఎంత శ్రద్ధతో ప్రయత్నిస్తున్నదో చూడండి. సరిహద్దుల విషయములో ఆంధ్రుల యొక్క హక్కులు కాపాడే విషయములో ప్రభుత్వం తగినంత శ్రద్ధ తీసికోవలసిందని, ప్రస్తుతము యీ సవరణ అవసరము లేదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, అసలు ఈ amendment ప్రస్తుతానికి చాల premature అని నా అభిప్రాయం. దీని విషయంలో చాలా అభిప్రాయ భేదములున్నవి. అది గాక, అసలు పటాస్కర్ రిపోర్టును యీనాడు మనం అంగీకరించడమా లేదా ? అది ఆంధ్రులకు ఎంత అన్యాయముచేసిందన్నీ అందరకు తెలుసు. అందును గురించి మాత్రము అందరికీ ఖచ్చితమైన అభిప్రాయ భేదము లున్నవి. ఆంధ్రప్రభుత్వం కూడ యీ విషయములో చాలా అన్యాయము చేసిందని కూడ అభిప్రాయ భేదములున్నవి. పటాస్కర్ award యొక్క ఫలితము statutoryగా మనకు యింత వరకు ఏమీ రాలేదు. అది ఎప్పుడు వస్తుందో, ప్రభుత్వం లెవెల్ కూడ ఒప్పుకున్నట్లుగా చెప్పడము లేదు. ఒకవేళ ప్రభుత్వం లెవెల్ లో ఒప్పుకున్నప్పటికినీ అది శాసనబద్ధము అయ్యేటంతవరకు, శాసన పూర్వకముగ మనము అంగీకరించటానికి వీలులేదు. దానికి సంబంధించిన provisions మనము యిందులో create చేయటానికి వీలులేదు. అలాంటి శాసనము పటాస్కర్ award అనే పేరుతో రాబోతున్నది. గనుక ఇప్పుడు మేము

payment of compensation అవుతున్నా మంచే, అది వచ్చినప్పుడు దానిని oppose చేస్తారో, అసలే రాకుండా పోతుందో, ఎవ్వరికి తెలియనటువంటి పరిస్థితు లలో దీనిని తీసుకొని రావడము correct కాదని, నేను దీనిని గురించి point of order ను raise చేయదలచుకున్నాను. అందువల్ల దీనిని accept చేయ కూడదని కూడ మనవిచేస్తున్నాను. ఇప్పుడు అది Act అయితేనేగాని యీ provisions పెట్టటానికి వీలు లేదు. ఆ యాక్టు ప్రస్తుతము మన వద్ద లేదు. అలాంటి యాక్టు రానిదే, ఊరకనే formalగా ఏదో పటాస్కర్ రిపోర్టును మనము అంగీక రించాము గనుక దానియొక్క పరిణామాలు రాబోతున్నవనే ఉద్దేశ్యముతో ముందుగానే statutoryగా శాసనబద్ధమైన రూల్సులో ఆ కారణముతో మరొక మార్పును ప్రస్తుతము చేయడము సరి కాదు. అందువల్ల యిప్పుడు యీ సవరణను consideration లోనికి తీసుకోటానికి వీలు లేదని దీనికి నేను point of order ను raise చేస్తున్నాను.

*శ్రీ పి. గోపాలురెడ్డి (తిరుత్తని - జనరల్): అధ్యక్షా! ఈ సవరణ ఉత్తమ మయినదని, సక్రమమైనదని నేను అభిప్రాయ పడుతున్నాను. అందువల్లనే నేను దీనిని బలపరుస్తున్నాను పటాస్కర్ రిపోర్టు న్యాయమైనదో, అన్యాయమైనదో అది వేరే విషయము. దానిని గురించి ఇప్పుడు మనము మాట్లాడవలసినవసరములేదు. ఉభయ ప్రభుత్వాలు దానియొక్క అంగీకారమును తెలియజేశారు. అంతవరకే దానిని ఉండనివ్వండి.

రెండవ విషయము. మన ప్రజలు కొన్ని లక్షల రూపాయలు compensation తీసుకోకుండా అన్ని తతంగాలు అయిపోయినతరువాతకూడ—మద్రాసు ప్రభుత్వంనుంచి డబ్బు రాబట్టుకోలేకుండా ఉన్నారు. మనప్రజలుపడే అవస్థలు ఇక్కడ సభ్యులకు కొంతమందికి తెలిసి ఉండవు. ఇప్పుడు ఆ డబ్బుకొరకు ప్రజలు తాప త్రయ పడుతున్నారు. పటాస్కర్ రిపోర్టు కారణముగా ఆ డబ్బును Deposit చేయకుండా ఉన్న పరిస్థితులలో తీసుకోడానికి వీలులేకుండా ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. వారి అవస్థలు అక్కడ స్థానికంగా ఉంటున్న మాబోటివారికి తెలుసు. కాని ఇతరులకు తెలియకపోవచ్చు. చిన్నచిన్న జమీం దార్లకు ఇవ్వవలసిన Compensation ఆంధ్రప్రభుత్వము ఎగవేయడములేదు. తిరుత్తని తాలూకాలోని ప్రజలకు ప్రభుత్వం లోన్సు రూపములోను, ఇతరత్రా గాను లక్షలకొలది డబ్బు యిచ్చియున్నారు. పటాస్కర్ ఎవార్డు ప్రకారముగా కొన్ని భాగాలు మద్రాసు స్టేటుకు పోయినప్పుడు ఆ డబ్బు మనకు జమ అవుతుంది. ఆ ప్రభుత్వమునుంచి దాదాపు పది లక్షలదాకా మనకే రావలసి ఉంటుంది. కాని

మనము యివ్వవలసినదిమాత్రము ఉండదు. రేపు అక్టోబరు మొదటి తేదీనే పటాస్కర్ ఎవార్డు ప్రకారమే అమలు జరుగుతుందని మంత్రిగారు చెబుతున్నారు. సూచనలుకూడా అదేమాదిరిగా కనబడుతున్నవి. ఈ మూడు మాసములలో మునిగిపోయేది ఏమీలేదు. కాబట్టి యీ సవరణవలన ఆ డబ్బు యివ్వకుండా నిలిపి ఉంచడమే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. నేను యీ సవరణను బలపరుస్తున్నాను.

* శ్రీ కె. వెంకటరావు : ప్రభుత్వానికి యీ విషయములో అసలు వచ్చిన difficulty ఏమిటంటే- 30-6-1958 వ తేదీ payment కు last date అయింది. ఎందువల్లనంటే, Estate Villages లో Survey and settlement పూర్తి అయిన తరువాత ఇన్నిరోజులలోగా compensation ఇవ్వవలసి ఉంటుంది అని నిర్ణయించడమువల్ల, ఆ ప్రకారము 30-6-58 తేదీకి compensation చెల్లించవలసియున్నది. కాని ఆ ప్రకారము payment చేయటానికి ప్రభుత్వానికి సాధ్యము కాలేదు. పైగా ప్రభుత్వానికి రావలసిన బాకీ ఒకటి ఉన్నది. మన ప్రభుత్వము ఇవ్వవలసిన బాకీకూడ ఉన్నది. అరణియార్ ప్రాజెక్టుక్రింద ఉన్న భూములకు compensation మనకు ఇవ్వవలసినది deposit చేయబడలేదు. దానికి సంబంధించిన Estate తాలూకు డబ్బు మనముకూడా deposit చేయలేదు. అందువలన ఈ situation ను legalise చేయటానికి యీ దినము యీ amendment ను తీసుకొనిరావడము జరిగిందికాని, వేరే విషయము ఏమీలేదు. తక్కినవి అన్నీ subsidiary కారణములే. ఇప్పుడు మాకు తెలిసినంతమటుకు జరగవలసినదేమంటే ఇప్పుడు దీనికి Financial adjustment చేయవలసియున్నది. వీరికి compensation మేము ఇవ్వము అని చెప్పడము లేదు. ఇదివరకు ఆంధ్రస్టేటు ఉండగా ఒక Act pass అయింది, దానిక్రింద యీ Financial adjustment జరగాలి. అది దీనికి apply కాదుగనుక చేయవలసివచ్చింది. అందువల్ల దానికొరకు ఒక section క్రొత్తయాక్టులో పెట్టవలసివస్తుంది. దాని యొక్క స్వరూపము ఏమిటో తెలియదు. కాని, డబ్బుయిస్తామనే చెబుతున్నాము. అప్పుడు ఎట్లా యిచ్చినా బాధలేదు. ఈరోజున ఇస్తే మరల దానిని recover చేయవలసివస్తే, చేయగలమో లేదో అనేది ఒకటి స్ఫుటముగా తెలియక, ఇలాంటి అనిర్ణీతమైన పరిస్థితి ఉండడంవలన Legal protection కొరకు, emergency provision క్రింద యీ amendment యొక్క అవసరము ఏర్పడింది. అంతేకాని వేరే ఉద్దేశ్యమేమీ లేదు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : అరణియార్ ప్రాజెక్టుకు దీనికి సంబంధము లేదు, దానికి దీనికి ముడిపెట్టుతున్నారు. ఇప్పుడు గోపాలురెడి

గారుకూడ చెప్పారు. ఆరణియార్ ప్రాజెక్టుక్రింద రావలసిన డబ్బు ప్రజలకు రావాలి. ఆ ప్రజలు ఇక్కడ ఉన్నను, అక్కడ ఉన్నను, ఈ ఎసెంబ్లీలో ఉన్న ప్రతినిధులద్వారా ఆందోళన చేయవచ్చు. డబ్బు వచ్చేటట్లు చేసుకో వచ్చు. లేకపోతే మంత్రిలను ఒత్తిడి చేయవచ్చు. ఆ డబ్బు తీసుకోటానికి ఎట్లా గైనా ప్రయత్నము చేయవచ్చు. కాని యీ విషయము అట్లాకాదు. ఇక్కడి నుంచి ఆ స్టేటుకు వెళ్లే ప్రజలకున్నూ యీ compensation కున్నూ ఏలాంటి సంబంధము లేదు. అక్కడకు వెళ్ళేప్రజలు అక్కడకు వెళ్ళుతారేకాని, compensation తో వారికి ఏమి సంబంధము ? ఇప్పుడు తిరుపతి దేవస్థానానికి సంబంధించిన compensation ఇవ్వకపోతే...

మిష్టర్ స్పీకర్ : జమీలు మద్రాసు ప్రభుత్వానికి transfer అయితే వారే ఇవ్వాలికదా ! ఇక్కడకు అక్కడి జమీలు వస్తున్నవి గనుక మన ప్రభుత్వం వారికి compensation ఇవ్వాలి. ఇక్కడి జమీలు అక్కడికిపోతే యీ వాక్కులు ఆదాయము అక్కడికి పోయినప్పుడు మద్రాసు ప్రభుత్వము ఆ amount ఇస్తారా ? లేకపోతే ఇక్కడ ఈ ప్రభుత్వంవారే యివ్వవలసి యుంటుందా ?

శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు : అది సరేనండి. ఇప్పుడు వీరికి రావలసినది రానప్పుడు, మనము కూడ ఇవ్వవలసిన దానిని గురించే చెబుతున్నాను. ఈ ప్రజలకు ఆప్రజలకు సంబంధించినది అయితే వారు ఆయా స్టేటులకు పోయినప్పుడు ఆయా ప్రభుత్వాలను ఒత్తిడి చేయవచ్చు. ఇప్పుడు యీ ఏరియా నుంచి అక్కడికి పోయేటంతవరకు ఇవ్వవలసిన డబ్బు ఎవరు ఇవ్వాలి ? మన ప్రభుత్వము ఇవ్వము అని చెప్పటానికి కారణము ఏమి?

మిష్టర్ స్పీకర్ : కొద్ది రోజులలోనే పోతున్నారు గదా!

శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు : పోనివ్వండి. వారు పోయిన తరువాతనే తీసుకోండి. తీసుకోటానికి ప్రభుత్వానికి శక్తి లేదా ? ఇది ఒక్కటేనా ప్రభుత్వానికి రావలసిన డబ్బు?

శ్రీ కె. వెంకటరావు : రామకృష్ణరాజుగారు నన్ను convince చేయటానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం ఇవ్వవలసిన డబ్బు recover చేసుకోటానికి మార్గము ఏమిటి ? ఇదివరకు Resolution ఒకటి ఉన్నది. Standing things అన్నీ అప్పటికి అయిపోయినవి. ఎవరివి ఎవరికి పోయినా, ఎవరివి వారివే నన్నారు. ఉదహారణ చెబుతాను. ఇదివరకు సేలం జిల్లాలో ఏదో ఒక విషయము

ఉంటే అది Claim చేయటానికి ఆంధ్ర గవర్నమెంటుకు వలులేకపోయింది. అట్లాగే గోదావరి జిల్లాలోని విషయమును గురించి మద్రాసువారు Claim చేయటానికి వీలులేక పోయింది. రేపు పొద్దున కూడ అట్లాంటి పరిస్థితి వస్తుంది అనుకోండి. అప్పుడు మనకు రావలసిన నాలుగు లక్షల యాన్యుటీలు మనకు రాకుండా పోతాయి. వాటి మీద వచ్చే క్రొత్త taxes వగైరాలు అన్నీ వారికే పోతాయి. అలాంటి సెక్షను కొత్తయాక్టులో పెట్టితే, దానికి compensation ఇచ్చుకోవడం మనతోటి ఆగిపోతుంది. అది దీని మూలంగా escape కావచ్చు. రేపు ప్రొద్దున negotiations లో మీకు వచ్చే వాటికి మీరు ఇచ్చుకోవాలి. మాకు వచ్చేవాటికి మేము ఇచ్చుకోవాలి అనో, లేకపోతే vice-versa అనో ఒక నిర్ణయమునకు రాగానే, దాని ప్రకారము మేమే ఇవ్వవలసి వస్తే మేము ఇవ్వ టానికి ఏలాంటి అభ్యంతరములేదు. అలాంటి situation ఒకటి clear కావటానికి తేదిలో difference వచ్చింది గనుక, కొంచెము transitory గా ఒక Legal provision కొరకు యీ amendment అవసరమని తెచ్చినాము. ఎవ్వరి Compensation నూ ఎగర గొట్టి, పట్టుకు పోదామన్న ఉద్దేశ్యము కాదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు : మంత్రిగారు అలాంటిది clear కావటానికే యీ provision పెట్టుచున్నట్లుగా చెబుతున్నారు. సార్. ఇది clear గానే ఉన్నది. ఈ భాగానికి సంబంధించినంతవరకు మీరు పంచుకోవాలి. వారు ఇవ్వకపోతే మీరు బలవంతముచేసి తీసుకోటానికి మీకు మార్గములు ఉన్నవి. వీరు మధ్య Estates వారిని బాధ పెట్టడము ఎందుకు అని అడుగుతున్నాను. ఈ Compensation Estates వారికి పోతున్నది. ఈ Estates కు సంబంధించినది ఇది ఒక్క విషయమే కాదు. గోపాలురెడ్డిగారు చెప్పినట్లుగా, యింకా లోన్సు వగైరాలు ఎన్నో యిచ్చారు. అక్కడ ప్రభుత్వంవారు కూడ ఇచ్చారు. ఇవి అన్నీ వారు వసూలు చేసుకోరా? అట్లాగే మనకు రావలసినవి మనకు రావా? కాబట్టి మీకు మీకు మధ్య ఎన్నో విషయాలు ఉన్నవి. అవి ఎట్లాగైనా ఇచ్చుకుంటారు, పుచ్చుకుంటారు. అట్లాంటప్పుడు ఈ Compensation ఇవ్వడానికి దానికి సంబంధము ఏమిటి? దీనిని మాత్రము ప్రత్యేకించి ఇవ్వము అని చెప్పడము ఏమి న్యాయము అని అంటున్నాను. కాకపోతే, పటాస్కర్ రిపోర్టు ఎప్పుడు వస్తుందో, అసలు వస్తుందో, రాదో, ఎవ్వరికీ కూడ తెలియదు. అందాకా ఆగండి అని చెపుతూ యీ పేదవాళ్లను ఏడ్పించడము ఏమికారణంచేత అని అడుగుతున్నాను. ఇది న్యాయము కాదు. మీరు ఇవ్వవలసింది ఇచ్చి వేయండి. మీకు రావలసినది

రాబట్టుకోండి. రాబట్టుకోటానికి మీకు మార్గములు ఉన్నవి. రాబట్టుకోటానికి ప్రభుత్వానికి ఉన్నమార్గాలు, ఇతరులకు ఉంటాయా?

Madras Government యివ్వము అని చెప్తారనుకోండి, మీరుయిస్తారా? అదే మేము అడగడం. మాకు ఎవరో ఒకరు యివ్వాలికదా? ఇవ్వవలసి వచ్చినప్పుడు వారో, మేమో, అని నిర్ధారణ కాకుండా uncertainty ఎందుకు వచ్చినదో నాకు తెలియదు. ఒకవేళ యివ్వగూడదని తీర్మానం అయితే మన ప్రభుత్వం యివ్వవచ్చును వారు యివ్వకపోతే నిర్బంధం చేసి తీసుకోవచ్చు.

మిష్టర్ స్పీకర్ : "Shall be deferred" అన్నారు. "యివ్వం" అనలేదు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : అవునండి. 'Defer' అనటానికి ఏమి కారణం అని నేను అడుగుతున్నాను. ఇస్తే మీరు యివ్వాలి లేకపోతే వాళ్లు యివ్వాలి. రేపు Act అమలులోకి వస్తుందనుకోండి, మద్రాసు ప్రభుత్వం యిస్తామంటే మాకు సంతోషమే. లేదు, వాళ్లు యివ్వవలసిన పనిలేదు అంటే మన ప్రభుత్వం ఇచ్చుకోవాలనా, లేదా ?

శ్రీ పి. గోపాలురెడ్డి : దీనిలో కాలనిర్ణయం పొడిగించమంటున్నారు గాని మరేమిలేదు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : అది సరేనండి. కాలనిర్ణయాన్ని గురించే యిప్పుడు మాట్లాడడం. ఎప్పుడైనా అవుతుంది. మీరైనా, వారైనా యివ్వాలి.

మిష్టర్ స్పీకర్ : ఆ Law లో ఉంటుంది కదా ?

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : ఆ Law లో ఉండి వారు యివ్వకూడదు అన్నప్పుడు మీరు యిచ్చుకోవాలనా, లేదా? ఇప్పుడు మీరు యిచ్చిన దాని వల్ల ఏమి చెడిపోతుంది ? ఎక్కడ ఉన్నది అక్కడ ఉంటుందిఅంటె, అనేకం ఉన్నవి. ఈ Estates కు సంబంధించి, ఈ area కు సంబంధించి అనేకం ఉన్నాయి. Half-compensation, అదంతా యిచ్చేస్తారా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈ సందర్భంతో Pataskar awardను ఉంచవచ్చునా ? లేదా ? అనేది నా point, అసలు main spirit వేరే సంగతి.

అందువల్ల తమరు దీనిమీద ruling యిస్తే, ఆ తరువాత ఈ rule మీద మా అభి ప్రాయం చెప్పడానికి వీలు ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ : Ruling లేదు. అభిప్రాయం లేదు. I have allowed it. ఇదివరకే పటాస్కర్ రిపోర్టు ఇక్కడ చర్చకు వచ్చినది. Discuss చేశాము. Practically the opinion is that we shall accept it. Difference of opinion ఉన్నమాట నిజమే. It is likely that the question may be taken up ఇప్పుడు ఆ పటాస్కర్ ఎవార్డ్ ప్రకారం పోతారో? మారుస్తారో, అదంతా details. That will be decided by the Law. ఆ Law వచ్చేదాక యిప్పుడు యివ్వవద్దు, ఇవ్వవద్దు అంటే అసలు యివ్వవద్దు అనికాదు. ఆ Law లోనే ఏదో fix up చేస్తారు. వారు యివ్వాలా, వీరుయివ్వాలా అనేటటు వంటిది నిర్ణయిస్తారు. I consider this amendment is in order. ఏదైన దీనిని గురించి చెబితే చెప్పండి.

*Sri R. B. Ramakrishnaraju* : There is no law preventing the Government from paying.

*Mr. Speaker:* It is a question of fact. What can I do? I cannot give a ruling.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆ పరిస్థితిలో యిది అమలు జర పడం అవసరమనే నా అభిప్రాయం. పటాస్కర్ commitment ఉంటుంది. లేనట్లయితే దీనిలో వస్తుంది. దానిమీద మీరు ruling యిచ్చారు. దానిని question చేసేది లేదు. అందువల్ల ఈ rule తాత్కాలికంగా adjustment కోసం అని, బిల్లు వచ్చేంతవరకు అవసరమని అభిప్రాయ పడుతున్నాను. బలపరుస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు : నా సమాధానం, నేను పొద్దునే చెప్పాను. ఒక్క point మాత్రం చెప్పాలి. Land holders కష్టపడుతారనే విషయం రామకృష్ణ రాజుగారు stress చేశారు. Compensation pay చేయలేదు గాని Interim payment యిస్తూనేఉన్నాము. వారికి. interm payments, Compensationలో లెక్క కట్టరు. ఎంత ఆలస్యం అయితే అంత land holders కు లాభం.

*Mr. Speaker*: The question is;

"That the following amendment to the Rules framed under sub-section (1) of section 40 of The Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948 (Madras Act, XXVI of 1948) be approved as required under Sub-section (2) of Section 40 of the said Act."

Amendment

To rule 3 of the Rules made under Sub-section (1) of Section 40 of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948, the following provision shall be added, namely :—

'Provided that in the case of etates now situated in the Tiruttani taluk of Chittoor District, which are likely to be transferred to the Madras State in pursuance of the Award made by Sri Pataskar, the compensation payable shall be deferred until a law made by Parliament providing for the transfer of border villages takes effect.

The amendment hereby made shall be deemed to have come into force on the 30th June 1958.

శ్రీ కె. వెంకటరావు : డివిజను కోరుతున్నాను.

*Mr. Speaker*: The question is :

"That the following amendment to the Rules framed under Sub-section (1) of Section 40 of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948 (Madras Act XXVI of 1948) be approved as required under Sub-section (2) of Section 40 the said Act."

Amendment

To rule 3 of the Rules made under sub-section (1) of section 40 of the Madras Estate (Abolition and Conversion into Ryotwari) Act, 1948, the following proviso shall be added, namely :—

'Provided that in the case of estates now situated in the Tiruttani taluk of Chittoor District, which are likely to be transferred to the Madras State in pursuance of the award made by Sri Pataskar, the compensation payable shall be deferred until a Law made by Parliament providing for the transfer of border villages takes effect.

The amendment hereby made shall be deemed to have come into force on the 30th June, 1958.

*Sri P. Sundarayya* : Voting has been challenged and you have to take the number of persons who are for and against the amendment.

*Mr. Speaker* : I cannot allow it. Now, it is my discretion. I have used my discretion in the proper way.

The House then divided.

Ayes : 150 Noes : 4

The motion was adopted.

## Consideration of the Report of The Andhra Pradesh Public Service Commission

శ్రీ కె. సుబ్బారావు (హిందూపూరు జనరల్): Point of Order, Sir ! పబ్లిక్ సర్వీస్ కమీషన్ యిచ్చిన రిపోర్టుపైన చర్చచేసి, ఎవరి యిష్టానుసారం వారు మాట్లాడినట్లయితే దానికి గౌరవ భంగం కలుగుతుంది. కాబట్టి, మీరు ఆలోచించి చర్చకు allow చేయకూడదనేది నా అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్ : నాకు అటువంటి అధికారం ఉన్నదీ లేనిదీ ఆలోచించాలి. అటువంటి అధికారం నాకు ఉన్నట్లయితే సుబ్బారావుగారి సలహాను తీసుకొని చేదును. అటువంటి అధికారం లేదు. రాజ్యాంగ ప్రకారం ఈ సభకు ఉన్నప్పుడు దానిని ఎవరూ కాదనలేరు.

శ్రీ కె. సుబ్బారావు : మంచిచెడ్డలు చూచి, ఆలోచన చేసే అధికారం మీకు ఉంది. ఏ తీర్మానం గాని, సెక్షన్‌నుగాని allow చేయవచ్చునా, లేదా అనే అధికారం మీకే ఉన్నది: ఇంకెవ్వరికి లేదు,

మిస్టర్ స్పీకర్ : Point of order క్రింద వస్తేతప్ప......

శ్రీ కె. సుబ్బారావు : Point of order, raise చేశాను.

*Mr. Speaker* : It must come under some rules. It must violate some rules or some provisions in the Constitution.

*శ్రీ యన్. సంజీవరెడ్డి : రాజ్యాంగం ప్రకారం చర్చించడానికి హక్కు ఉన్నది, దానిని ఎవరు కాదనలేరు. Unless there are some things out of the way and glaring గా ఉంటేతప్ప, normal గా ఈ రిపోర్టును accept చేస్తూఉంటారు. ఈ రిపోర్టులోకూడ పెద్ద differences ఏమీలేవు. చర్చలు చేసినప్పుడు balanced గా మాత్రం చర్చలు చేస్తే బాగుంటుంది. ఏమైన సలహాలు ఉంటే యివ్వడం, లేకపోతే వదలిపెట్టడం సమంజసము.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా ! ఇప్పుడు నేను కోరేది ఏమిటి అంటే— మీరు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఈ రిపోర్టు 8వ తేదీన తీసుకొందామని చెప్పినమాట నిజమే ! దీనినిగురించి మా Opposition party వారి అందరితోను సంప్రదించాను. ఇది ఈ రోజున తీసుకోకుండా, ప్రభుత్వానికి అభ్యంతరం లేకపోతే వచ్చే సెషన్లో మొదటివారంలో తీసుకొన్నట్లయితే సాకల్యంగా చదవడానికి, స్టడీ చేయడానికి వీలుంటుంది. ప్రభుత్వానికి, మీకు అభ్యంతరంలేకపోతే వచ్చే సెషన్కు వాయిదా వేయమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : నాకు ఏమీ అభ్యంతరం లేదు.

* శ్రీ యన్. సంజీవరెడ్డి : నాకు కూడ అభ్యంతరం లేదు. కాని House లో దీనిపై మాట్లాడాలా, అక్కరలేదా అనే point పైన మాట్లాడుతున్నాం. దీనిపై చర్చ చేయడానికి రాజ్యాంగం ప్రకారం అందరికీ హక్కు ఉంది. దానిని ఎవరూ కాదనకూడదు It is a consitutional provision and nobody can question it. Adjourn చేయడానికి నాకేమీ అభ్యంతరంలేదు. ఏమైన ప్రత్యేక పరిస్థితులలో తప్ప మామూలుగా సర్వీస్ కమీషన్ రిపోర్టు చర్చించాలా అనేదానిని గురించి ఆలోచించమని కోరుతున్నాను. Next session కు దానిని వాయిదా వేద్దాం.

మిస్టర్ స్పీకర్ : లీడర్సు బాగా స్టడీచేసి ఒక అర్ధగంటసేపు sobre గా

మాట్లాడినట్లయితే బాగుంటుంది. దీనిని బజారులో పెట్టినట్లు గాకుండా లీడర్సు చదివి ముఖ్యమైన విషయాలపై చర్చచేస్తే బాగుంటుంది.

శ్రీ కె. సుబ్బారావు : లీడర్సు మాట్లాడుతే వేరే మాట్లాడుకోవచ్చు. ఇప్పుడు సభలో దానిని పెట్టి, మళ్లీ adjourn చేయడం ఎందుకు ?

మిస్టర్ స్పీకర్ : For the present discussion on this is, adjourned Sine die. తరువాత బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో కూర్చొని ఆలోచిద్దాం. తరువాత నిన్నటి బిజినెస్ ఉన్నది. ల్యాండు ఎంక్రోచ్‌మెంటు బిల్లు విషయంలో రెండు పాయింట్లు వచ్చాయి. సెలక్టు కమిటీకి అది పంపబడుతున్నది

శ్రీ గోపిడి గంగారెడ్డి : Point of order, Sir ! తమరు నిలబడిఉండగా క్రాస్ చేయవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ : నేను నిలబడినప్పుడు రావడం పోవడం ఏమీచేయకూడదు. That is the conuention and I hope Hon. Members will bear it in mind.

## Ruling of the Chair Re : Amendments to Sections of the Original Act not touched by Government.

మిస్టర్ స్పీకర్ : The Madras Land Encroachment (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 సెలెక్టుకమిటీకి పంపాము. అందులో 6వ సెక్షన్‌కు సభ్యులు అమెండుమెంటు యిచ్చారు. దానిని allow చేయడమా, కాదా? అట్లాగే ఆక్టులో తక్కిన సెక్షన్స్‌కు అమెండుమెంట్సు యివ్వవచ్చునా? దానిని సెలక్టుకమిటీ వారు ఆలోచిస్తారా? Is the whole Act before the Assembly? అనే విషయం ఉన్నది.

తెలంగాణా ప్రాంతానికి యింతవరకు ఒక ఆక్టు ఉన్నది. దానిని రద్దుచేస్తూ క్రొత్త దానిని substitute చేస్తున్నారు. As it is గా 'Andhra Act, పెట్టకుండా కొన్ని సవరణలను ప్రభుత్వంవారు తీసుకొని వస్తున్నారు. అటువంటప్పుడు తక్కిన మెంబర్సుకు కూడ, యింకా కొన్ని సవరణలను తీసుకొని రావడానికి అధికారం ఉన్నదా లేదా? అనే విషయం నేను చూచాను. నాకేమీ సరియైన final authority దొరకలేదు. అల్‌స్టర్‌కు ఏమైన పార్లమెంటులో చేశారేమో

లేకపోతే పేల్సుకు, స్కాటులెండుకు ఏమయిన చేశారేమో చూడాలి నేను చూచినంతవరకు precedent ఏమీ లేదు ప్రస్తుతం మట్టుకు I shall giv a ruling in favour of the House. అంటే యితర సెక్షనులు కూడా చర్చ చేయడానికి అవకాశం ఉన్నదని యిప్పుడు రూలింగు యిస్తున్నాను. కాబట్టి Act లో ఉన్నటువంటి అన్ని సెక్షన్స్‌ను సెలక్టు కమిటివారు ఆలోచించి త్వరలో పూర్తి చేస్తే బాగుంటుంది. ఇప్పుడు ఈ బిల్లులో సభ్యులు ముట్టుకొంటున్న ౯వ సెక్షనుతో సహా అన్ని సెక్షన్స్ ఆలోచించడానికి అవకాశం ఉందని, ప్రస్తుతపు నా రూలింగు is subject of course to my giving a final ruling.

*Sri S. K. V. Krisnavataram* (Tadepalligudem - General) : Subject to your final ruling with regard to this matter or any other Bill arising subsequently?

మిస్టర్ స్పీకర్ : When any other bill arises' అనేది తరువాత చూచుకొందాము. ఈ బిల్లు విషయం యింతే.

## The Land Acquisition (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958.

*Sri K. Venkata Rao :* I beg leave of the House, to withdraw the Land Acquisition (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా ! దీనికి కారణాలు ఏమిటో మంత్రి గారు చెప్పినట్లయితే బాగుంటుంది అసలు ఏ కారణాలవల్ల మంత్రిగారు బిల్లు ప్రవేశపెట్ట దలచుకొన్నారు? ఏ కారణాలచేత ఉపసంహరించుకొంటున్నారు? అలా కారణాలు వివరించినట్లయితే చర్చకు అవకాశం ఉంటుంది.

శ్రీ కె. వెంకటరావు : ఏమి ఉంది? నేను మొదటే చెప్పాను. The motion before the House is that I seek the permission of the House to withdraw the Land Acquisition Bill.

శ్రీ పి. సుందరయ్య : దానికి కారణాలు ఏమిటో చెప్పండి.

శ్రీ కె. వెంకటరావు : ఏమీలేవు. నేను చెప్పవలసిన అవసరంలేదు. చెప్ప దలచుకోలేదు.

శ్రీ పి. సుందరయ్య : నేను అధ్యక్షులను అడుగుతున్నాను చెప్పించగలరా?

*Mr. Speaker* : I have no right to ask him.

శ్రీ పి. సుందరయ్య : అయితే నేను మాట్లాడుతాను.

*Mr. Speaker* : Rule 149 of the Assembly Rules reads :

'Withdrawal of a Bill–The member-in-charge may, at any stage of a Bill, withdraw the Bill with the leave of the Assembly.' Is the Assembly going to give the leave?

శ్రీ పి. సుందరయ్య : మంత్రిగారు ప్రతిపాదించిన దానిని, ఉపసంహరించుకోడానికి పర్మిషన్ యివ్వమని కోరుతూ motion తెచ్చారు. దానిని వ్యతిరేకిస్తూ మాట్లాడుతున్నాను. ఎందుచేతనంటే ల్యాండు ఎక్విజిషన్ ఆక్టు చాలా ముఖ్యమైనది. ఈ చట్టం యింతవరకు ఆంధ్ర ప్రాంతం వరకు ఉండేది. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌కు వర్తింపజేయాలని తీసుకొని వచ్చారు. హైదరాబాదులో కూడ ల్యాండు ఎక్విజిషన్ ఆక్టు ఉంది. దానిలో కూడ కొన్ని ప్రొవిజన్సు ఉన్నాయి. అసలు యిది సెంట్రల్ ఆక్టు. ల్యాండు స్టేటు లిష్టులోనికి వచ్చిన తరువాత, దాని మీద రాష్ట్ర ప్రభుత్వాలు కావలసిన సవరణలు చేసుకోడానికి Constitution లోని 2nd list ప్రకారం కూడ మనకు అధికారం ఉంది. Compensation లాంటి కొన్ని సమస్యలు వచ్చినప్పుడు, రాజ్యాంగం ప్రకారం ప్రెసిడెంటు అనుమతి కావాలని ప్రొవిజన్ ఉంటే ఉండవచ్చు. ఏమైనప్పటికినీ, ఆంధ్ర ప్రాంతంలో ఉన్నటువంటి Act ను తెలంగాణా ప్రాంతానికి తీసుకొని రావడానికి ప్రయత్నం జరిగింది. జరిగినప్పుడు, కొన్ని క్లాజులలో యిప్పుడు ఉన్న పద్ధతి ప్రకారం చాలా ఆలస్యం జరుగుతోంది. నోటీస్ జారీ చేసినప్పుడు 6 వారాలలో జారీ చేయాలని ఉంది. 6 వారాలలో నోటీస్ జారీచేస్తే, అతను అందుకొని, దాని మీద అతని సంతకం ఉంటే తప్ప, లేకపోయినట్లయితే నెలలకొలది ఆలస్యం అయిపోతోంది. ఎక్విజిషన్ ప్రొసీడింగ్సు బాగాసాగేదానికి, దాని ప్రొసీజరు యింకా షైటు చేయడానికి ప్రభుత్వం ఈ బిల్లు తీసుకొని వచ్చింది. రెండు నెలలలో నోటీస్ జారీచేసి అతను అందుకొన్నా లేకపోయినా, రశీదు రానవసరం లేకుండానే, రిజిష్టర్డు పోష్టులో పంపించినట్లయితే–మామూలు రిజిష్టర్డు పోష్టు లెటరు చేరే దానికి ఎన్ని రోజులు పడుతుందో, అన్ని రోజులు మినహాయించివేసి, చేరినట్లుగా ప్రెజ్యూమ్‌చేసి, ప్రభుత్వం ప్రొసీడ్ కావచ్చునని, ప్రధానసవరణగా, ల్యాండు ఎక్విజిషన్ ఆక్టుకు ప్రభుత్వం ఒక సవరణ పెట్టింది.

ఈ బిల్లు ఇప్పుడు ఉన్నదాని కంటె మెరుగైనది. ప్రజోపయోగకరమగు పనులకు అనగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతములలో స్కూల్సుకు, హాస్పిటల్సుకు,

ఇండ్లకు, కోఆపరేటివ్ గిడ్డంగులు మొదలైన వాటికి అవసరమైనప్పుడు అనువగు స్థలమును ప్రభుత్వం స్వాధీనం చేసుకొనుటకు ఈ బిల్లు ద్వారా హక్కు కలుగుతుంది. ఈ విషయంలో ఈ బిల్లును మేము పూర్తిగా బలపరుస్తున్నాము. అటువంటి అవకాశం కొరకు ప్రవేశపెట్టిన బిల్లును ఈ రోజు ప్రభుత్వం ఎందుకు విరమించుకోవలసి వచ్చింది? దానికి కారణాలు వివరించమంటే మంత్రిగారు "నేను ప్రతిపాదించాను, ఈరోజు వాపసు తీసుకుంటున్నాను, అది నా యిష్టం" అన్నారు. ఈ బిల్లులో ఇంకా కొన్ని లోపాలు ఉన్నవని, ఈ act క్రింద Procedure లో చాలా ఆలస్యం జరుగుతున్నదని మేము మొదటనే అసెంబ్లీలో చెప్పినాము. ప్రభుత్వం emergency అని declare చేసిన 15 రోజుల తరువాత కలెక్టరు ఒక నోటీసు ఇచ్చి acquire చేయవచ్చును అనే Provision ను పెట్టి సరిగా అమలు పరుచుట అవసరం. దానికి మేము ఒక సవరణను కూడ ఇచ్చాము. ప్రభుత్వానికి ఇంత పెద్ద మెజారిటీకి ఉన్నప్పటికినీ విరమించుకోవాలని ఎందుకు ప్రయత్నిస్తున్నది? ఈ బిల్లులో భూమిని స్వాధీనం చేసుకొను విషయమే గాక నష్టపరిహార సమస్య కూడ ఒకటి ఉన్నది. నష్టపరిహారం గురించి కలెక్టరు ఒక అవార్డును ఇవ్వవచ్చు. నష్టపరిహారం అక్కడ ఇచ్చారని, ఎక్కువ రావాలంటూ ఎవరి భూములనైతే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందో వారు కోర్టులలో కేసులు పెట్టుకొనుటకు అవకాశమున్నది. ప్రభుత్వం నష్టపరిహారాన్ని ప్రకటించిన తరువాత ఏ కోర్టుకూడ దానిని విచారించుటకు వీలులేకుండ ఈ act ను సవరించాలి. ప్రభుత్వమునకు అలాంటి అధికారం ఉండాలని మా అభిప్రాయం. ఇలాంటి సవరణలను తీసుకరాకపోవడం బిల్లులో పెద్ద లోపమని మేము భావిస్తున్నాము. చర్చ సందర్భములలో ఆ విషయాన్ని సభముందు పెడతాము. ప్రభుత్వం అంగీకరించిన పాస్ కావుతుంది లేదా త్రోసివేయవచ్చును. కాని అసలు బిల్లునే ఉపసంహరించుకోవలసిన అవసరమేమి వచ్చిందో మాకు అర్థం కావడం లేదు.

*Mr. Speaker*: They may bring it in any form they like. అది వారి యిష్టం.

శ్రీ పి. సుందరయ్య : ఉపసంహరించుకోవడం కూడ వారి యిష్టమేననుకోండి. మెజారిటీ ఉన్నది గాన వారు ఏమైనా చేయవచ్చును.

మిస్టర్ స్పీకర్ : మీరేమైనా amendments తెచ్చారా?

శ్రీ పి. సుందరయ్య : సెలెక్టు కమిటీకి పంపాలని ఒక అమెండ్‌మెంటు ఇచ్చాము.

శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం – జనరల్): రెండు నెలలకు బదులు ఒక నెల నోటీసు ఇచ్చిన చాలునని ఇంకొక amendment ఇచ్చాము.

శ్రీ పి సుందరయ్య: తెలంగాణా ప్రాంతంలోని acts ను రద్దుచేస్తూ ఆంధ్రలో అమలులో ఉన్న చట్టాలను తీసుకొనివచ్చునప్పుడు మంత్రివర్గం లెవెల్ లోను, official level లోనూ చర్చలు జరిగినంతమాత్రాన సరిపోదు. ప్రతి పక్ష సభ్యులతో కూడిన సెలెక్టు కమిటీకి పంపించి పరిశీలించుట అవసరం. సెలెక్టు కమిటిలో ఎలాగూ శక్తి వంతుల మెజారిటీ పెట్టుకుంటారు. దానికి మేము ఏమియు అనుటలేదు. ఆ అవకాశాన్ని ఇచ్చిననే అది సరియైన పద్ధతి ఔతుంది. ఆంధ్ర, తెలంగాణ ప్రజలను integrate చేయుటకు, మానసికంగా యిద్దరిని ఒకటిగా చేయుటకు అదే సరియైన పద్ధతి ఔతుంది. కాని మేము official level లో చేస్తున్నాము, తెలంగాణకు ఏ విధంగానూ నష్టం కలుగజేయటం లేదు, ఎందుకు మీరు వ్యతిరేకిస్తున్నారని చెప్పినంత మాత్రాన చాలదు. మూడు వందల మందిలో చర్చించి దినాలు గడపాలనే ఉద్దేశం మాకు లేదు. ఎన్ని చట్టాలనైనా త్వరగా సమన్వయం జేయాలనే మా సంకల్పం. అందుకే ప్రతిపక్షంతో కూడిన చిన్న కమిటీ అయినచో సవరణలు సత్వరంగా చేసుకొని త్వరగా ముందుకు పోగలమనే ఉద్దేశంతోనే మేము ఈ సవరణ పెట్టాము. సెలెక్టు కమిటీలో ప్రభుత్వం ప్రతి పాదించిన సవరణలేగాక ఇతర క్లాజులను సవరించుటకు, సూచించుటకు అనువుగా 18 మందికంటె ఎక్కువలేని కమిటీని నియమించవలయును. మేము మా ప్రాథమిక హక్కును, శాసన సభ హక్కును గుర్తించే మేము Land Encroachment Act ఇలాంటి acts లోని ప్రధానాంశాలు వచ్చినప్పుడు సెలెక్టు కమిటీకి పంపించి దాని పర్శిషణ తీసుకోవలసిందని కోరినాము. దానిపై మీరు tentative రూలింగు ఇచ్చారు. తరువాత పార్లమెంటరీ ప్రొసీజర్ ను చూచి Wales, Scotland దేశాలలో ఇలాంటి acts ను ఎలా apply చేస్తున్నారో పరిశీలన చేసి final ruling ఇస్తామన్నారు. ఒక act ను అంతా వర్తింపచేస్తూ దానిలోని కొన్ని క్లాజులకు మాత్రమే ప్రభుత్వం సవరణలు చేస్తున్నప్పుడు మిగిలిన క్లాజులకు సవరణలు సూచించుటకు అసెంబ్లీకి హక్కు ఉందా, లేదా అనే విషయం తేల్చుకోవాలంటూ మీరు తాత్కాలిక రూలింగు ఇచ్చారు. ఆ అవకాశం ఇచ్చారు గనుక compensation క్లాజుకు సంబంధించి సెలెక్టు కమిటీకి పంపాలని కోరుతామనే అభిప్రాయంతో మంత్రిగారు నేను proceed కాను, బిల్లును ఉపసంహరించుకుంటానని చెప్పడం అసెంబ్లీయొక్క సాంప్రదాయాలను గాని, ఈ రోజు మీరు ఇచ్చిన రూలింగును గాని గౌరవించుటకు పూనుకున్నారని నేను భావించుటలేదు. ఈ విషయంలో ఇంకా serious గానే నేను చెప్పవలసి ఉంటుంది. మెజారిటీ ఉన్నదికదాయని

మీరు ఇచ్చిన రూలింగును పురస్కరించుకొని బిల్లును ఉపసంహరించుకుంటాను అని అన్నచో అసెంబ్లీ ఏమిచేయాలి ? అసెంబ్లీ గౌరవమును కాపాడేపద్ధతి ఏమిటి ? అసెంబ్లీయొక్క అధ్యక్షునియొక్క గౌరవాన్ని కాపాడవలసిన మెజారిటీ పార్టి అధికార పార్టి అధ్యక్షులు ఇచ్చిన రూలింగు యిష్టంలేదు గాన...

శ్రీ కె. వెంకటరావు : మీ అభిప్రాయం చెప్పడమే గాని ఏ కారణమూ నేను చెప్పలేదు. మీ interpretation మీద argue చేసుకొనడం కేవలం అది vicious circle యొక్క వ్యవహారమే ఔతుంది. నేను చెప్పని కారణాన్ని ప్రభుత్వం మీదగాని, నా మీదగాని ఆరోపించడం చాలా అసంభవం, అసందర్భమైన విషయం.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా ! అందుచేతనే నేను మూడు పర్యాయాలు బిల్లును ఉపసంహరించుకొనుటకు గల కారణాలను తెలుపమని అడిగినాను.

శ్రీ కె వెంకటరావు : నాకు చెప్పవలసిన బాధ్యతలేదు. నేను చెప్పను. మీ యిష్టంవచ్చినట్లు interpretation చేసుకోవచ్చు. కాని అది ప్రభుత్వ అభిప్రాయమని చెప్పే హక్కు మీకు ఎంతమాత్రమూ లేదు.

శ్రీ పి. సుందరయ్య : ప్రతిపక్షము గూడ బలపరుస్తున్న ఈ బిల్లును ఉపసంహరించుటకు గల కారణాలను తెలుపమని కోరినా వారు నిరాకరించారు. కాబట్టి అధ్యక్షులు ఇచ్చిన రూలింగుతప్ప వేరే ఇంకొక కారణం నాకు కనుపించడం లేదు. అన్యకారణాలను వివరించనంతవరకు ఇదే కారణమని చెప్పుటకు నాకు సంపూర్ణ హక్కు ఉన్నది. అధ్యక్షులు (ప్రతిపక్షంగూడ ఆమోదించింది) ఇచ్చిన రూలింగు వారికి వ్యతిరేకంగా ఉన్నంతమాత్రాన ఉపసంహరించుకుంటామని అనడం మెజారిటీ పార్టీ, అధికార పార్టీ తీసుకోవలసిన step కాదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : రూలింగు వ్యతిరేకమనే విషయం వారు చెప్పలేదు కదా !

శ్రీ పి. సుందరయ్య : వారు అన్నారని నేను చెప్పుటలేదు. ఆ ఉద్దేశ్యంతప్ప వేరే కారణాలున్నచో ఇప్పటికైనా చెప్పమనండి. అలా చెప్పుటలేదు. గనుక ప్రభుత్వానికి ఉపసంహరించు కొనుటలో ఈ ఉద్దేశ్యం తప్ప ఇంకొకటిలేదని పదే పదే ఈ అసెంబ్లీ వేదికనుండి ఘంటాపథంగా చెప్పే హక్కు నాకు ఉన్నది. ఇది సరియైన పద్ధతికాదు. కాబట్టి కళా వెంకట్రావుగారు ఏదో ఆవేశంలో ఉపసంహరించుకుంటానని అన్నప్పటికి ప్రభుత్వాన్ని పునరాలోచించమని కోరుతున్నాను అందుచేత అది సరియైనదికాదు. ఒకవేళ కళా వెంకటరావుగారు ఆవేశంలో ఆ

విధంగా అన్నప్పటికినీ, మీరొకసారి యీ విషయాన్ని గురించి ఆలోచించి, ఎంతో ప్రజోపయోగకరమైన యీ బిల్లును ఉపసంహరించుకొనడం ఉచితం కాదు. గనుక తిరిగి దానిని శాసనసభలో ప్రవేశపెట్టవలసినదిగా కోరుతున్నాను. ఒకవేళ యీ రోజున ప్రభుత్వం compensation యివ్వడానికి తయారుగా లేకపోవచ్చు. దానిని గురించి తరువాత Select Committee లో చర్చించి ఉన్న యిబ్బందులను సవరించుకొనవచ్చును.

అందువలన యీ Bill ను ఉపసంహరించుకొనడం ఎంతమాత్రమూ న్యాయం కాదు; సాంప్రదాయ సిద్ధంకాదు. కనుక మంత్రిగారు తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను. ఆవిధంగా మంత్రిగారు ఒప్పుకోకపోయినట్లయితే దానిని vote కు పెట్టినప్పుడు మేము వ్యతిరేకించకతప్పదు.

శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం: అధ్యక్షా! ప్రతిపక్ష నాయకులు సుందరయ్యగారు చేసిన విమర్శకు ఆధారమేమీలేదు. అది సహేతుకమైనది కాదని నేను మనవి చేస్తున్నాను. ఈ బిల్లును రెవెన్యూ మంత్రిగారు ఉపసంహరించుకొనడమును బట్టి వెంటనే మనం అనేక దురభిప్రాయాలు దానికి ఆపాదించడం పొరబాటే అవుతుంది. ఇంతకు ముందే తమరు ruling కూడా యిచ్చి ఉన్నారు. లాండ్ ఎక్విజిషణ్ ఆక్టు మీద ప్రభుత్వం తెచ్చిన బిల్లులోవున్న ప్రతి Provision ను Select Committee వారు చర్చించాలా, లేక Original Act ను అదే విధంగా తెలంగాణా ప్రాంతానికి వర్తింపచేస్తు ప్రభుత్వం తీసుక వచ్చిన amendments మాత్రమే చర్చించాలా, అనే విషయాన్ని దీర్ఘంగా ఆలోచించి, యీ సందర్భములో పార్లమెంటు యొక్క సాంప్రదాయాలను కూడా పరిశీలించి, తరువాత మరల యిటువంటి పరిస్థితి వచ్చినప్పుడు దానికి సరియైన ruling యిస్తామని తమరు చెప్పివున్నారు. ప్రస్తుతానికి మాత్రం ఒక రూలింగ్ యిచ్చారు. తమరే అటువంటి సందిగ్ధావస్థలో నున్నప్పుడు, ప్రభుత్వం యీ బిల్లును కూడా పెట్టినట్లయితే ఆ బిల్లులోఏవిధంగా రూలింగు యిచ్చారో, ఆ రూలింగే దానికి కూడా వర్తిస్తుంది. వారేమంటున్నారంటే - Original గా 'Andhra State Act' అనే దొకటి వున్నది. States Reorganisatin Act ప్రకారం 'Territorial changes and formation of New States' అని sections 3 లో—

'As from the appointed day, there shall be added to the State of Andra the territories comprising the districts of Hyderabad, Medak, Nizamabad, Khammam, Warangal, Karimnagar, Nalgonda and Mahboobnagar...' అనివుంది. దానిని యీ territories కు extend చేయడమనేది యీ Act కు సంబంధము ఉన్నది

గనుక ఆ territories కు extend చేస్తూ, కొన్ని Sections కు మాత్రం amendments తీసుకవస్తాం అని ప్రభుత్వంయొక్క వాదన. ఇది చాలా సీరియస్ అయిన వాదనే గాని సామన్యమైనది కాదు. ఇకముందు ముందు దైనందికంగా ఎన్నో Acts తెలంగాణా ప్రాంతానికి విస్తరింపజేయవలసిన అవసరం ఉన్నది. అలాంటి సమయంలో కూడా యీ క్లిష్ట సమస్య ఉద్భవించి తీరుతుంది. కాబట్టి ప్రస్తుతానికి మాత్రం ప్రభుత్వం యీ బిల్లును ఉపసంహరించుకుంది. అంత మాత్రంచేత లేనిపోని నిందలు ఆపాదించడం అక్రమమే అవుతుంది. ఈ పరిస్థితి స్పష్టమైన తరువాత ప్రభుత్వం తిరిగి దీనిని వచ్చే సమావేశంలో ప్రవేశపెట్ట వచ్చును. ప్రభుత్వం ఐచ్ఛికంగా తనంతట తాను దీనిని తీసుకవచ్చిందే గాని,మనమేమి Compel చేస్తే తీసుకుని వచ్చినటువంటిది మాత్రం కాదు. అందు వలన ప్రభుత్వం దీనిని ఎందుకు ఉపసంహరించుకుంటున్నదో అందుకు reasons ఏమిటో తెలియపరచ వలసిన అవసరంవున్నట్లు కూడా కనబడుటలేదు. అందుచేత సుందరయ్యగారి విమర్శకు యిందులో తావు లేదు. 'The Government is fully justified in asking permission of the House to withdraw the Bill and I supportthe motion.

శ్రీ కొండా లక్ష్మణబాపూజీ (చినకొండూరు): అధ్యక్షా, ఈ సమయములో Land Acquisition Act తెలంగాణా కొరకు చాలా అవసర మని నేను భావిస్తున్నాను ఐతే ఇప్పుడున్న బిల్లులో చాలా అవకతవకలున్నమాటమాత్రం వాస్తవం. దీనిని యింత వరకు Act గా చేయక పోవడం వలన దీనికి సంబంధించిన చాలా కేసులు పెండింగుగా వుండడం సంభవిస్తున్నది. కనుక దానిని ఉపసంహరించుకొనకుండా దానిని గురించి చర్చించి, నేడే Act చేసినట్లయితే తెలంగాణా ప్రాంతానికి చాలా మేలు కలుగగలదని నేను అభిప్రాయ పడుతున్నాను. అయితే ఇంతకు ముందు Speaker గారు యిచ్చిన Ruling ను బట్టి యీ బిల్లు యివాళ pass అయ్యే ఆశ మాత్రం కనబడడంలేదు. అధ్యక్షుల రూలింగును ఆధారంగా తీసుకొని, Opposition Benches నుండి consequentialగా affect కానటువంటి sections కు amendments తీసుకుని వచ్చినప్పుడు వాటి విషయంలో తుది నిర్ణయం తీసుకొనడానికి కూడా ప్రస్తుతం సాధ్యం కావడం లేదు. ఎందుకంటే యీ విషయంలో తమరు final గా decision యివ్వలేదు. Tentative decision ప్రకారముగా నేడు యీ amendments పైన final decision కూడా తీసుకోలేని పరిస్థితి ఉద్భవించింది. ఒకవేళ Opposition వారికి తెలంగాణా సమస్యలపై హృదయ పూర్వకమైన సానుభూతి గనుక వుంటే, consequential గా affect కానటువంటి Sections పైన తమరు రూలింగ్ యిచ్చినప్పటికీ, వారు ఎటువంటి amendments లేకుండా, వారు యీ బిల్లుతో సహకరించవలసిందని, మంత్రి గారు యీ బిల్లును వుపసంహరించుకొనకుండా దీనిని యీ రోజున చర్చించి,

pass చేయడానికిగాను తిరిగి ఆలోచించవలసినదిగా కోరుచున్నాను. Opposition వారు కూడా ప్రభుత్వ పక్షము నుండి సూచింపబడిన amendments కు affect కానటువంటి, Sections కు ఎటువంటి amendments లేకుండా సహకరించవలసింతని కోరుతున్నాను. మంత్రిగారు దీనిని ఉపసంహరించుకొనకుండా తిరిగి సానుభూతితో ఆలోచించవలసిందని వారిని ప్రార్థిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ పి నరసింగరావు (హుజూరాబాదు-జనరల్): అధ్యక్షా! Integration of laws విషయంలోనయినా, Extension of laws విషయంలోనయినా అత్యవసరమయినది Land Acquisition Bill అని నేను భావిస్తున్నాను. గత 1½ సంవత్సరాలనుంచి Land Acquisition విషయం వచ్చినప్పుడు ప్రస్తుతం చట్టంలో లోపాలున్నాయి. వాటిని సవరించి క్రొత్తచట్టం తెస్తామని రెవిన్యూమంత్రిగారు చెబుతూవచ్చారు. ఇన్నిరోజులు ఊరుకొని ఇప్పుడు ఈ బిల్లు తీసుకొనివచ్చి—

మిస్టరు స్పీకరు: అది అంతా ఎందుకు? ఈ పూట పరిష్కారం అయ్యే మార్గం గౌరవసభ్యులు సూచించారు. తక్కిన విషయాలలోనికి వెళ్ళకుండా బిల్లులో ఉన్న విషయాలకు మాత్రమే పరిమితం చేసుకుంటారా అనేది ప్రశ్న.

శ్రీ పి. నరసింగరావు: ఈ బిల్లును ఈరోజున పూర్తిచేయాలనే అభిప్రాయ పడుతున్నాను. మీరు ఇచ్చిన రూలింగును దృష్టిలో పెట్టుకొని, ఈ బిల్లు ఈరోజు పూర్తికావాలనుకుంటున్నాము కాబట్టి అందుకు అనుగుణంగానే ప్రవర్తిస్తాము.

*శ్రీ* పి. సుందరయ్య: అధ్యక్షా! ఈ బిల్లు ఈరోజుననే పాసయ్యేసమస్య లేనేలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లెజిస్లేటివ్ కవున్సిలు ఒకటి వచ్చినది. ఈరోజుననే అన్నిక్లాజులూ అరగంటలో మూడు రూలింగ్సు పూర్తిచేసినా, ఇది అమలు లోనికి రావడానికి లేదు. ఆగస్టు 11 ప్రాంతములో Joint session సమావేశం అవుతుంది. గవర్నరు ఉమ్మడి సమావేశాన్ని ప్రారంభించేవరకు రాజ్యాంగం ప్రకారం కౌన్సిలు పని చేయడానికి సాధ్యంకాదు, మన session prorogue అయి తిరిగి joint session సమావేశం కావాలి. సెలక్టు కమిటీకి పంపి బిల్లును ఆలస్యం చేయాలని కాదు.

*Mr. Speaker*: If you allow it to go to the Select Committee without any restriction, with regard to the whole Bill, then the whole matter will be solved. It will be sent to the Select Committee.

శ్రీ పి సుందరయ్య: సెలెక్టు కమిటీకి పంపినప్పటికి జాయింటు సమావేశానికి రెండుమూడు రోజులు ముందుగానే సెలెక్టు కమిటీ సమావేశమై బిల్లును చర్చించి ఒకే సమావేశంలో ప్యాసు చేయవచ్చును.

మిష్టరు స్పీకర్ : ఇప్పుడు బిల్లులో ఉన్న Provisions మాత్రము సెలెక్టు కమిటీలో చర్చించాలికాని మిగతా సెక్షన్లు విషయమై సవరణలు ఇవ్వకుండా ఉండాలనే విషయం ఏమిచెబుతారు ?

శ్రీ పి. సుందరయ్య : ఆ విషయం అంగీకరించడానికి నేను తయారుగా లేను. ఈ బిల్లులో ఉన్న సెక్షన్లకు తప్ప మిగతా సెక్షన్లకు—Original Act లోని సెక్షన్లకు-సవరణలు ప్రతిపాదించమనికాని వాటిని చర్చించనవసరం లేదనికాని నేను అంగీకరించడంలేదు. తమరు ఇచ్చిన రూలింగు ప్రకారం temporaryగా అట్టి సవరణలు ప్రతిపాదించే హక్కు మాకు ఉన్నది. ఇందులో బిల్లును ఆలస్యం చేయాలనే ఉద్దేశం మా కేమీలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా ! ఇప్పుడు వచ్చిన సమస్య తేలిపోయింది. ఇంతవరకు మధ్యంగా ఉన్నదికాని ఇప్పుడు తేలిపోయింది

మిస్టరు స్పీకర్ : మీరు ఉపన్యాసం ఇవ్వనక్కరలేదు. I am going to close it in four minutes.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య* : శాసనం ఒకటి వచ్చింది. లంతకుముందు ఒకశాసనం సెలక్టు కమిటీకి పంపాము దాని పరిణామంగా ఇది వచ్చినదని ప్రతిపక్షానికి అభిప్రాయం ఉన్నది. అది అవునా, కాదా అనేది ప్రభుత్వం చెప్పలేము

*Mr. Speaker* : Why should they say so? సందిగ్ధంగా ఉంటే అన్ని బిల్లులూ వస్తాయేమో. They may be able to convince the Speaker and get a final ruling in their favour.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య* : రెవిన్యూ మంత్రిగారు మాట్లాడుతూ ఆపాదించవద్దు, అన్నారు,

*Mr. Speaker* : It is all irrelevant. Do not talk like that.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య* : ఈ motion వెంటనే చర్చకు తీసుకోవాలని నా అభిప్రాయం.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు* : మంత్రిగారు తమ అభిప్రాయం చెప్పనిదే—

*Mr. Speaker* : It is not necessary. I give my ruling that he need not reply.

శ్రీ పి. సుందరయ్య : ప్రభుత్వంవారు motion ను insist చేస్తున్నారా?

శ్రీ కె. వెంకటరావు : అధ్యక్షా, వారు చెప్పిన అభిప్రాయంతో నేను యీ బిల్లును withdraw చేయడం లేదు. ఇది Central Act. President దగ్గర నుంచి concurrence తెచ్చుకున్నాను. అది Partial concurrence. For a particular purpose కోసం తెచ్చుకున్న concurrence. I cannot get over that difficulty immediately. విషయాన్ని ఆలోచించు కోడానికి వీలుగా withdraw చేస్తున్నాను. తమరి రూలింగును question చేసే అభిప్రాయం ప్రభుత్వ పార్టీ కి ఉంటుందా? I assure you of my absolute obedience in this matter. ఈ రోజున ఈ బిల్లుకొరకు వారికి తొందర వచ్చింది. ఫిబ్రవరి నెలలో బిల్లు ప్యాసు చేయాలంటే, వెంకటేశ్వర్లుగారు, సుందరయ్యగారు ఇచ్చిన వాగ్దానం సంగతి ఇప్పు డెందుకు? వారికి తొందర వస్తే మాకు ఒక కష్టం వచ్చింది Acquisition Act ప్యాసు చేసుకోకుండా ప్రభుత్వం జరుపాలనుకునే వెర్రివాణ్ణి నేను కాదు. నా ప్రభుత్వమూ కాదు. ఈ సందర్భంలో ఉపసంహరించుకోవలసి వచ్చింది అని, దానికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఇంత చర్చ జరిగిన తరువాత కూడా ఉపసంహరించు కోవాలనే ప్రభుత్వం పట్టు పడుతోంది. వారికి ఎట్లాగు మెజార్టీ ఉన్నది ఈ పరిస్థితులలో ఈ వోటింగులో మేము పాల్గొనడం అనవసరం. మేము walk out చేస్తున్నాము.

[The members of the Communist Party left the Assembly Chamber.]

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Independent group కూడా walk out చేస్తున్నది.

[Members of the Independent Group then left the Assembly Chamber]

శ్రీ పి. నరసింగరావు : ప్రభుత్వ పక్ష సభ్యులు ఈ బిల్లును తీసుకోవాలని సూచించినా ప్రభుత్వం అంగీకరించలేదు కనుక సోషలిస్టు పార్టీ సభ్యులు కూడా ఈ వోటింగులో పాల్గొన బోవడం లేదు.

[Members of the Socialist Party then left the Assembly Chamber.]

*Mr. Speaker*: The question is:

That leave be granted to withdraw the Land Acquisition. (Andhra Pradesh Extension and Amendment) Bill 1598.

The motion was adopted.

## The Andhra Pradesh Extension of Laws Bill, 1958.

*Sri G. Venkata Reddi Naidu*: Sri, I beg to move: "That the Andhra Pradesh Extension of Laws Bill, 1958, be read a first time".

*Mr. Speaker*: Motion moved.

( Pause )

*Mr. Speaker*: The question is:

That the Andhra Pradesh Extension of Laws Bill 1958, be read a first time.

The motion was adopted.

Sri *G. Venkata Reddi Naidu*: Sir, I beg to move: "That the Bill be read a second time."

*Mr. Speaker*: Motion moved.

(Pause)

*Mr. Speaker*: The question is:

"That the Bill be read a second time.

The motion was adopted.

*Mr. Speaker*: The question is:

"That Clauses 2 to 8 stand part of the Bill."

The motion was adopted.

Clauses 2 to 8 were added to the Bill.

*Mr. Speaker*: The question is:

That Clause 1 stands part of the Bill.

The motion was adopted.

Clause 1 was added to the Bill.

*Mr. Speaker*: The question is:

That the Schedule stands part of the Bill.

The motion was adopted.

The Schedule was added to the Bill.

*Mr. Speaker*: The question is:

That the preamble stands part of the Bill.

The motion was adopted.

The preamble was added to the Bill.

*Sri G. Venkata Reddi Naidu*: Sir, I beg to move:

"That the Bill be read a third time and passed.

*Mr. Speaker*: Motion moved.

(Pause)

*Mr. Speaker*: The question is:

"That the Bill be read a third time and passed."

The motion was adopted.

**The Andhra Court fees and Suits Valuation (Andhra Pradesh Amendment) Bill, 1958.**

*Sri G. Venkata Reddi Naidu*: Sir, I beg to move:

That the Andhra Court Fees and Suits Valuation (Andhra Pradesh Amendment) Bill, 1958 be read a first time.

Mr. *Speaker*: Motion moved.

శ్రీ జి. వెంకటరెడ్డినాయుడు: అధ్యక్షా! ఇదివరకు Court Fees Actలో అణాలున్నవి వాటిని నయాపైసలలోకి మార్చాలని యీ బిల్లు ఉద్దేశ్యం. I move, Sir, that the Bill be taken for consideration.

*Mr. Speaker*: The question is:

That the Andhra Court Fees and Suits Valuation (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a first time.

The motion was adopted.

*Sri G. Venkata Reddy Naidu* : Sir, I beg to move :

"That the Bill be read a second time"

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker* : The question is :

That the Bill be read a second time.

The motion was adopted.

*Mr. Speaker* : The question is :

"That clauses 2 to 5 stand part of the Bill"

The motion was adopted.

Clause 2 to 5 were added to the Bill.

*Mr. Speaker :* The question is :

That the preamble stands part of the Bill.

The motion was adopted.

The Preamble was added to the Bill.

*Sri G. Venkata Reddi Naidu* : Sir, I beg to move :

"That the Bill be read a third time and passed".

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker* : The question is :

That the Bill be read a third time and passed.

The motion was adopted

*Mr. Speaker*: The House now stands adjourned sine die.

*The House then adjourned sine die.*

15393